వైవీయూలో లా పరీక్షల తనిఖీ

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న లా సెమిస్టర్ పరీక్షా కేంద్రంలో రిజిస్ట్రార్ ఆచార్య వెంకటసుబ్బయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డితో కలిసి ఎపి.జె అబ్దుల్ కలాం గ్రంథాలయ ప్రాంగణంలో జరుగుతున్న లా పరీక్షా కేంద్రానికి వచ్చారు. విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షల ఏర్పాట్లపై, సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. 657 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు సహాయ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ వివరించారు. **పీజీ పరీక్షలు ప్రారంభం** యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 545 మంది విద్యార్థులు హాజరయ్యారు. 26వ తేదీ నుంచి మూడో సెమిస్టర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయని పరీక్షల సహాయ ప్రధాన పర్యవేక్షకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు.

బి.మఠం తహశీల్దార్ రాజకీయ బదిలీ!

20 రోజుల్లోనే చక్రం తిప్పిన నాయకులు
నిజాయితీ అధికారికి బదిలీ బహుమతి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డికి రాజకీయ బదిలీ తప్పలేదు. ఈ నెల ఐదున తహశీల్దార్ అసైన్‌మెంట్ కమిటీలో అధికార పార్టీకి మండల స్థాయి ప్రజాప్రతినిధి అనుచరుల కుటుంబంలో ఐదుగురు పేర్లు నమోదు చేయకపోవడమే బదిలీకి కారణమని తెలుస్తోంది. సహకార సొసైటీ భవన స్థలం కేటాయింపు వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన నాయకులతో విభేధించడం తెలిసిందే. ఎన్‌హెచ్-67 జాతీయ రహదారి భూములు కోల్పోతున్న లబ్ధిదారుల పేర్ల నమోదు చేయడంలో చట్ట ప్రకారం వ్యవహరించకపోవడంతోనే విభేధాలు తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. పై మూడు అంశాల్లో చట్ట ప్రకారం వ్యవహరించడమే బదిలీకి కారణమైనట్లు తెలుస్తోంది. అసైన్‌మెంట్ కమిటీలో ఒకే కుటుంబంలోని నలుగురు, ఐదుగురు పేర్లు చేర్చాలని పట్టు బట్టడాన్ని వ్యతిరేకించడమే ఘర్షణకు కారణమని తెలుస్తోంది. గతంలో బి.కోడూరు మండలంలో తహశీల్దార్ చేసిన సమయంలో మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధికి చెందిన మైనింగ్‌కు అనుమతి విషయంలో చట్టం ప్రకారం వెళ్లడంతో అక్కడి నుంచి బదిలీకి గురైనట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ మండల మెజిస్ట్రేట్ అధికారిపై బెదిరింపులకు దిగినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు కిమ్మనక పోవడం విస్మయాన్ని కలిగించింది. పైగా ఘర్షణ చోటుచేసుకున్న 20 రోజుల్లో తహశీల్దార్‌ను బదిలీ చేయడం శోచనీయం. నిజాయతీ అధికారులకు జిల్లా ఉన్నతాధికారులు బదిలీ బహుమతిని ఇవ్వడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు గానీ తమ సహెూద్యోగిపై బెదిరింపుల ఘటన పట్ల స్పందించకపోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా బదిలీ చేయడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఆగదు

- ఎపి జెఎసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రభుత్వ, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి సమస్యలు పరిస్కరించకపోతే ఉద్యమం ఇంతటితో ఆగదు ఎపి జెఎసి అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులపట్ల ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష ధోరణియే ధర్నాకు కారణం అని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగుల విజ్ఞప్తుల మేరకు ఆర్‌టిసిన ప్రభుత్వం విలీనం చేసిన ప్రభుత్వ పిటిడి(ఆర్టీసి) ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కూడా జాప్యం చేస్తోందని వాపోయారు. దశాబ్దాలుగా ఉన్న సౌకర్యాలకు కోతలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జెఎసి వైస్ చైర్మన్ పురుషోత్తం, ప్రభుత్వ డ్రైవర్స్ సంఘం రాష్ట్ర నాయకులు కొండయ్య, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ నాయకుడు దివాకర్, సర్వశిక్ష అభయాన్ నాయకుడు వెంకటేశ్వర్లు, క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ నాయకురాలు అనురాధ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాల వెంకటేష్, సుబ్బయ్య, శ్రీనివాసులు రెడ్డి, కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు నాయకులు నాగముని, శ్రీనివాసులు రెడ్డి, బోస్, పంచాయతీ డిపార్టుమెంటు నుంచి తిరుపాలయ్య, కార్మిక సంఘ నాయకులు వేణుగోపాల్, సుబ్బయ్య, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివరామి రెడ్డి, సుధాకర్, రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంఘం నాయకులు అంకాల్ కొండయ్య, అధికసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్

ప్రజల నడ్డి విరుస్తున్న మోడీ ప్రభుత్వం

- సిపిఎం-సిపిఐ ప్రచార భేరిలో నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ బిజెపి పరిపాలనలో అనేకసార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శులు ఎన్.వెంకట శివ, రామమోహన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 45వ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ పరిసర ప్రాంతాల్లో బిజెపి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక, నిరంకుశ, బిజెపి మోడీని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని చెప్పారు. కేంద్రంలోని ఎన్‌డిఎ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీరం చేస్తూ కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. తద్వారా ఉద్యోగ ఉపాధి రంగాలను ప్రయివేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. మోడీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతి కుటుంబానికీ రూ. 10 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని, ధరలు తగ్గిస్తానని వాగ్దానం చేసి ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం దుర్మార్గకరమన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రూపాయలు రాయితీలు ఇచ్చి సామాన్యులపై ఎడాపెడా భారాలు మోపుతూ ప్రధాని మోడీ నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో విభజన రాజకీయాల పైన పేదలపై పడుతున్న ఆర్థిక బారాలపైన దళితులు మైనార్టీలపై వివక్షపూరిత కక్ష రాజకీయాలు అందరి కళ్ళు తెరిపిస్తున్నాయన్నారు. ఈనెల 29న నగరంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు దస్తగిరి రెడ్డి, ఉద్దే మద్దిలేటి,చంద్రారెడ్డి, డి.ఎం. ఓబులేసు, రాజామణి, భాగ్యలక్ష్మి, దేవి, వసంత, గంగరాజు ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ నాగేంద్ర,నగర కార్యదర్శి చైతన్య, సురేంద్ర పాల్గొన్నారు.

ప్రచార భేరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

గవర్నర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నారని, అందుకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జెసి గణేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో గవర్నర్ పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న అమీన్ పీర్ పెద్ద దర్గాను సందర్శించి, అనంతరం ఒంటిమిట్ట కోదండరామాలయాన్ని దర్శించుకుంటారన్నారు. జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించామని, గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గవర్నర్ పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎఎస్‌పి తుషార్ డుడీ, డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు, డిఎస్‌పి వెంకట శివా రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలి

ప్రజాశక్తి - బద్వేలు

నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

అంగన్వాడీ వర్కర్లు, ఆయాలకు గ్రాట్యుటీ అమలు చేయాలని యూనియన్ అధ్యక్షత, కార్యదర్శులు కె. సుభాషిణి, ఆర్. హుసేనమ్మ పేర్కొన్నారు. మంగళవారం భోజన విరామ సమయంలో బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీలు చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ సేవలు చేస్తున్నారని చెప్పారు. కరోనా సమయంలో ఇంటింటికి తిరిగి సర్వే చేశారని పేర్కొన్నారు. క్వారంటైన్ కేంద్రాల దగ్గర సేవలందించారని తెలిపారు. తక్కువ వేతనాలతో వెట్టి చారికి చేయిస్తున్నారని వాపోయారు. కనీస వేతనం రూ. 26 వేతనాలు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు తగ్గించాలని తగ్గించాలన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు నాయకులు ఎం. విజయమ్మ, కె.వి సుభాషిని ,కె.వి సులోచన, వాణి, వసంతమ్మ , హెల్పర్లు సునీత , ఉమాదేవి ,ఉమా మహేశ్వరి, ఎస్ కె జహీరాబీ, రాములమ్మ, ఎస్ .సుధా, ఖాదర్ బి, తులసి, ప్రభావతమ్మ, రమణమ్మ, సుజాత, అనురాధ పాల్గొన్నారు.

అక్రమ అడ్మిషన్లపై చర్యలు : ఎస్ఎఫ్ఐ

కడప అర్బన్ : విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయని వాటిపై జిల్లా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాలను ఏమాత్రమూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈతంతు విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ మామూళ్ల మత్తులో జోగుతూ కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

అమిత్‌షా దిగజారుడు రాజకీయాలు సిగ్గుచేటు

కడప అర్బన్ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్సూరు అక్బర్ అన్నారు. మంగళవారం పాతబస్టాండ్‌లోని అక్బర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టిలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో దళితులపై బిజెపి దాడులు చేస్తుందని తెలిపారు. చంద్రబాబు, లోకేష్ ముస్లిములకు అండగా ఉన్నారని చెప్పారు. సమావేశంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, కోశాధికారి హుస్సేన్, బిసి సెల్ ఉపాధ్యక్షులు దస్తగిరి, మైనార్టీ నాయకులు రాజంపేట సలాం, ఖాద్‌సాబ్ పాల్గొన్నారు.

తాగునీటి వసతిని కల్పించాలి

పోరుమామిళ్ల : మండలంలోని చిన్నకప్పలపల్లిలో తాగునీటి వసతి కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారురు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చిన్నకప్పలపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా శుద్ధ జలకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మునీంద్ర, బొంగు చెన్నయ్య, నారాయణ ఆమెకు విన్నవించారు.

సంకల్ప యాత్రకు సంఘీభావం

కాశినాయన : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్రకు కడప పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి శ్వేతా రెడ్డి సోమవారం ఆదోని దగ్గర సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ త్వరలో అధికారంలోకి రాబోతుందని ఆయన వారికి ధైర్యం తెలిపారు . ఆమె వెంట నరసాపురం ఎంపిటిసి గౌసియా పంచాయతీ ఉపసర్పంచ్ నాగేందర్ రెడ్డి వార్డు సభ్యులు రానెమ్మా రామయ్య, పీరావల్లి , జోగేశ్వరరావు, మరి కొంతమంది టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

జగనన్న కాలనీని పరిశీలించిన ఆర్‌డిఒ

పోరుమామిళ్ల టౌన్ : రంగసముద్రం పంచాయతీ సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీని మంగళవారం మధ్యాహ్నం బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకట రమణ పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్ ప్రకారం ప్లాట్స్ మొత్తం తిరిగి ఖాళీగా స్థలాలు, బేస్‌మఠాలను తనిఖీ చేశారు. స్థలాలు ఆకక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట హౌసింగ్ డిఇ రాజారత్నం, ఆర్ఐ యానాదయ్య, విఆర్‌ఒ రామ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బద్వేలు

బద్వేలులో నిర్వహించే యువజన సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులును జయప్రదం చేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయం నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 6,7 న బద్వేలులో నిర్వహించే రాజకీయ శిక్షణా తరగతులకు జిల్లా వ్యాప్తంగా వున్న డివైఎఫ్ఐ నాయకత్వం హాజరవుతారని చెప్పారు. రాష్ట్ర నాయకులు కూడా హాజరు అవుతారని అన్నారు. శిక్షణా తరగతులలో నిరుద్యోగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొంది చర్చిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గంగనపల్లి నాగార్జున, ఎస్.కె. మస్తాన్ షరీఫ్, రవికుమార్, ఇమ్మానేలు, డివైఎఫ్ఐ పట్టణ మహిళా కన్వీనర్ సి గురు దేవి, కో-కన్వీనర్ టీ నాగేశ్వరి, శిరీష, వృత్తిదారుల సంఘం నాయకులు పొంగూరు నాగరాజ్ ,కెవిపిఎస్ నాయకులు రాయప్ప, ఎం నరసింహ, రాజగోపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

ప్రజాశక్తి - కడప అర్బన్

మనబడి 'నాడు-నేడు' పనుల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి జాప్యం, నాణ్యతా లోపం లేకుండా నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని జెసి జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాలులో మనబడి 'నాడు నేడు' ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రెండవ దశ నాడు-నేడు పనులకు సంబంధించి 10 కాంపోనెంట్స్‌ను ఎంపిక చేసిన అన్ని పాఠశాలల్లో జూన్ 10 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తి చేసిన తర్వాతే అదనపు తరగతుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. పనులను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు వుంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. ా మండల స్థాయిలో మండల విద్యాశాఖ ఇంజినీరింగ్ అధికారి ఎప్పటికప్పుడూ ప్రతి పనిని తనిఖీ చేస్తూ నివేదికలందించాలని తెలిపారు. పాఠశాలల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నిర్ణయించిన 10 అంశాలకు సంబంధించి ఎక్కడ రాజీ లేకుండా నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలన్నారు. నిర్వహణలో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవ రెడ్డి, సమగ్ర శిక్ష ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసుల రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఇఇ కరుణాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, మండల ఇంజినీర్లు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.

జడ్జీలకు వీడ్కోలు, సన్మానం

ప్రజాశక్తి - కడప

బదిలీపై వెళుతున్న జడ్జిని సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

జిల్లా కోర్టులో బదిలీపై వెళ్తున్న సబ్ జడ్జి హేమలత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి(పిడిఎం) మోతిలాల్, సెకండ్ ఎడిఎం రియాజ్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ కవితకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానం చేశారు. మంగళవారం కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి, కార్యదర్శి వైటి జాన్సన్ కెనడి, ఉపాధ్యక్షులు పి.ఎస్. బాలసుబ్రమణ్యం, బార్‌సోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కడప బార్ అసోసియేషన్ మీటింగ్ హాల్లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి, మొదటి అదనపు జిల్లా జడ్జి సి. ఎన్. మూర్తి మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న జడ్జీలు అందరూ తాము వెళ్లే చోట కూడా మంచిగా పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న జడ్జిలు కేసులు విషయంలో న్యాయవాదులకు ఎంతగానో సహకరించారని అందుకు వారికి హృదయపూర్వకంగా బార్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాలుగవ అదనపు జిల్లా జడ్జి గీత, ఎక్సైజ్ కోర్టు జడ్జి హేమ స్రవంతి, అడిషనల్ సబ్ జడ్జి ప్రదీప్ కుమార్, ఆరవ అదనపు జిల్లా జడ్జి ఇంతియాజ్ అహ్మద్, కడప బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

కడప : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ఎ.నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిరంజన్‌నగర్ లోని పురవీధులలో ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలిన్టీర్లు వీధులను శుభ్రం చేశారు. పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటువ్యాధులు రాకుండా, అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే మనం నివసించే ప్రాంతాలు, చుట్టుపక్క ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు.

వేసవి వ్యాధులపై అప్రమత్తత అవసరం

కడప అర్బన్ : వేసవి వ్యాధులు అప్రమత్తంగా ఉండాలని కరపత్రాన్ని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, జె వి వి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ పేర్కొన్నారు. మంగళవారం జెవివి ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప విద్యాశాఖాధికారి మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున అవగాహన కరపత్రాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పెరిగిన ఉష్ణోగ్రతలు పెద్దలు, చిన్న పిల్లల్లో ఆరోగ్య సమస్యలు, అనారోగ్యంతో ఉన్నవారిలో, పెద్ద వయసు వారిలో డిహైడ్రేషన్ కారణంగా వడదెబ్బ, కిడ్నీ, కాలేయ సమస్యలు, కీళ్ళ నొప్పులు, రక్తపోటు పెరుగుతాయని చెప్పారు. వాటిపైన ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ వడదెబ్బ, చర్మం, కేన్సర్ ముప్పు, ఆస్తమాతో అవస్థలు, కలుషిత ఆహారంతో సమస్యలు, సన్ బర్న్ వంటి వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు కరపత్రంలో తెలిపామన్నారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని దగ్గర్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు.

ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి : ఫ్యాప్టో

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - బద్వేలు

పాఠశాలలను సందర్శించే పేరుతో ఉపాధ్యాయులను భయభ్రాంతులను చేయడాన్ని పాఠశాల విద్యా ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) వైఎస్ఆర్ జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. పాఠశాలల తనిఖీ సందర్భంగా ఉపాధ్యాయులను, అధికారులను ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేస్తూ దోషులుగా చిత్రీకరించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి పాఠశాలలను సందర్శించడాన్ని స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో పాఠశాలల స్థాయిలో వ్యవస్థీకృతంగా ఉన్న సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఉపాధ్యాయులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని సస్పెన్షన్ల పేర్లతో భయభ్రాంతులను చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వం సకాలంలో పనిచేయకపోవడం వల్ల ఉత్పన్నమవుతున్న లోపాలకు ఉపాధ్యాయులను కారణంగా చూపిస్తూ బలి చేయడం సరికాదన్నారు. కనీసం సంజాయిసి కూడా కోరకుండానే సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. సకాలంలో పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు సరఫరా చేయని ప్రభుత్వ పెద్దలను వదిలిపెట్టి దిగువ స్థాయి ఉద్యోగులను, ఉపాధ్యాయులను బలి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాలం చెల్లిన చిక్కీలను పాఠశాలలకు సరఫరా చేసిన ఏజెన్సీలను వదిలిపెట్టి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నాని వాపోయారు. పాఠశాలల పనివేళల అనంతరం విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పరిశీలన చేయడం, ఉపాధ్యాయులను ప్రజల ముందు అవమానపరిచేలా మాట్లాడటం లాంటి చర్యలు ఎవరి ప్రయోజనం కోసమని ఆయన ప్రశ్నించారు. ఒకపక్క ఉపాధ్యాయుల సస్పెన్షన్ల ద్వారా విద్యా వ్యవస్థ మెరుగు పడదని ప్రకటిస్తూనే మరోపక్క ఆయనే నేరుగా ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్య కార్యదర్శి తన వైఖరిని విడనాడి, ఉపాధ్యాయులను అధికారులను వేధించడం, భయభ్రాంతులను చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. లేనిపక్షంలో ఉద్యమ బాట పట్టక తప్పదని, అందుకు ప్రభుత్వం, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు ఎ.వి. రమణయ్య, యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్.శశిధర్ కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొండా చెన్నకేశవరెడ్డి, పి సుబ్రహ్మణ్యం, ఎన్. సురేష్ రవి కుమార్, టి.పెంచలయ్య పాల్గొన్నారు. **కడప అర్బన్ :** స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం వద్ద ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ ఎస్. మహమ్మద్ ఇర్షాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు ఎస్. ఇలియాస్‌బాష, కె. బాలగంగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆర్. అబ్దుల్లా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సాదిక్, రమణ, నజీబ్, సలీమ్, కిరణ్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆశా కార్యకర్తలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్స్ నియామకాల్లో రాజకీయ జోక్యం తొలగించాలని, ప్రభుత్వమే నియామకాలు జరపాలని డిమాండ్ చేశారు. పనిభారాన్ని తగ్గించి, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. శానిటేషన్ కమిటీల ద్వారా నియామకాలు జరపటం ద్వారా రాజకీయ నాయకుల ప్రాబల్యం పెరిగిందని తెలిపారు. కష్టపడి పనిచేసే వారిని తొలగించి వారి స్థానంలో అధికార పార్టీ అనుయాయులను నియమిస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరిలో నూతనంగా ఎన్నికైన 68 మంది ఆశాలకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదని, వారికి తక్షణమే ఇవ్వాలన్నారు. జీతాలు ఇవ్వకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని పేర్కొన్నారు. ఆశావర్కర్స్‌ని రోజు విలేజ్ క్లీనిక్ సచివాలయాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉండాలని, క్లినిక్‌లు క్లీన్ చేయడం, ఓపీ వర్క్, అటెండర్ పనులు చేయించడం తో పాటు ఉదయం, సాయంత్రం రెండు సార్లు రిజిస్టర్‌లో సంతకాలు చేయాలని అధికారులు వేధిస్తున్నారని చెప్పారు. రికార్డ్స్ సొంత డబ్బులు పెట్టి కొనాలని, సంబంధం లేని ఆన్‌లైన్ పనులను సొంత ఫోన్ ద్వారా చేయాలని హుకుం జారీ చేస్తున్నారని వాపోయారు. శెలవులు లేకపోవడంతో అనారోగ్యాలపాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి జి. రాజమణి మాట్లాడుతూ పని భారాన్ని తగ్గించాలి, సంబంధం లేని పనులు చేయించరాదని కోరారు. విధినిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆశా వర్కర్స్ నియామకాలలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. విలేజ్ హెల్త్ క్లినిక్ అండ్ సచివాలయాలడ్యూటీలు ఆశా వర్కర్లతో చేయించవద్దని పేర్కొన్నారు 104 ఉద్యోగుల కోసం ఆశా వర్కర్స్ తో ఎలాంటి అదనపు ఖర్చులు చేయించరాదని పేర్కొన్నారు. పని చేసే ఫోన్లు ఇవ్వాలని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు నాగలక్ష్మి, లక్ష్మి ప్రసన్న, స్వర్ణలత, మణి పాల్గొన్నారు.

కడప, అనంతపురం జట్ల విజయం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడపలోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ సీనియర్స్ టి20 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో భాగంగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లలో కడప జట్టు 7 వికెట్ల తేడాతో నెల్లూరు జట్టుపై విజయం సాధించింది. అనంతపురం జట్టు చిత్తూరు జట్టుపై రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఉదయం జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టుపై అనంతపురం జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. ఆ జట్టులోని సి. ఆర్. జ్ఞానేశ్వర్ 90, అభిషేక్ ఏం రెడ్డి 59 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని సాహెబ్ ఎండి ఖాన్, ఎం. దీపక్, ఎం. రాజు కుళ్లాయప్ప లు ఒక్కో వికెట్ తీసుకున్నారు. అనంతరం 207 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 19 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి రెండు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని అర్జున్ టెండూల్కర్ 50 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని ఎ. సూర్య 4 వికెట్లు తీసుకున్నాడు.

మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో నెల్లూరుపై 7 వికెట్ల తేడాతో కడప జట్టు ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఆ జట్టులోని పి. సుబ్రహ్మణ్యం 65 పరుగులు చేశాడు. కడప జట్టులోని ఎస్ఎండి రఫీ 2 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 164 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగుకు దిగిన కడప జట్టు 18.4 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 166 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ జట్టులోని డి. నరేన్ రెడ్డి 79, జీ.వి. పవన్ కుమార్ రెడ్డి 58 చేశారు. నెల్లూరు జట్టులోని సాకేత్రామ్ 2 వికెట్లు తీసుకున్నాడు.

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి బయల్దేరి మధ్యాహ్నం రెండు గంటలకు పులివెందుల చేరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వైఎసి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున చేరుకొని అవినాష్‌కు స్వాగతం పలికారు. అనంతరం సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రజల వినతులను స్వీకరించారు. ఎంపీని డిప్యూటీ సీఎం అంజద్‌బాషా కలిశారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో వారిద్దరూ 20 నిమిషాలపాటు మాట్లాడుకున్నారు.

ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న 11,12వ వార్డు సచివాలయం

అందుబాటులోలేని సిబ్బంది

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని 11, 12వ వార్డు సచివాలయంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు 'ప్రజాశక్తి' పరిశీలించగా, అక్కడ ఒక డేటా కంప్యూటర్ ఆపరేటర్, మరో ఉద్యోగి మాత్రమే కనిపించారు. మిగిలిన వారు ఎవరూ వార్డు సచివాలయంలో లేరు. 11, 12వ వార్డు సచివాలయంలోని ప్రజలు అధికారుల కోసం వేచి చూసి వెళ్లిపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 11, 12వ వార్డు సచివాలయంలో అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ విధులను సక్రమంగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మే 1నుంచి ఉచిత సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక చెర్లోపల్లి రోడ్డులోని సాహితీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల యాజమాన్య ప్రతినిధులు సంజీవరెడ్డి, సాయిరాంరెడ్డి మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్కిల్స్ ఆఫ్ హ్యాండ్ రైటింగ్, స్కిల్స్ ఆఫ్ దయాగ్రమ్స్, వంద మెంటల్ ఆఫ్ మ్యాథమెటిక్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. మే 1వ తేదీ నుంచి తరగతులు జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

రైతులకు ఉత్తమ సేవలందించాలి

ఖాజీపేట : రైతులకు ఉత్త మ సేవలందించి, వ్యవ సాయ రంగంలో వారు ఆధునిక పద్ధతులు అవలం బించేలా వారిలో చైతన్యం నింపి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని కెవికె సమన్వయకర్త వీర య్య సూచించారు. మం డల పరిధిలోని చెన్నముక్కపల్లె, ములపాక గ్రామాల్లో మంగళవారం రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కెవికె ఊటుకూరు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీప్రసన్న, ఆత్మ ఉప పథక సంచాలకులు వరలక్ష్మి, ఎఒ నాగార్జున, గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రతి రోజూ స్పందన

జమ్మలమడుగు రూరల్ : గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల సమయంలో స్పందన కార్యక్రమం ఉంటుందని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి జి.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక మీదట రెవెన్యూ డివిజన్‌లోని ప్రతి సచివాలయంలో స్పందన ఉంటుందన్నారు. అధికారులు తప్పక నిర్వహించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా హనుమనగుత్తి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమనగుత్తి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనట్లు ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సామాజిక భద్రత కలిగిన గ్రామ పంచాయతీ విభాగంలో ఉత్తమంగా ఎంపిక చేశారన్నారు. కలెక్టర్ విజయ్ రామరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచ నారుబోయిన సుబ్బమ్మ అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ నారుబోయిన సుబ్బమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, మండల విస్తరణ అధికారి రంతులయ్యను కలెక్టర్, ఉన్నతాధికారులు అభినందించారు.

సోషల్ ఆడిట్ తప్పక నిర్వహించాలి

కడప అర్బన్ : ప్రతి పాఠశాలా సోషల్ ఆడిటును స్కూల్ పర్మానెన్స్ ఎవల్యూషన్ టూల్ యాప్ తప్పనిసరిగా చేయాలని కడప, చింతకొమ్మదిన్నె మండల విద్యాశాఖ అధికారులు పాలెం నారాయణ, ఫుంటేలా వెంకటరామిరెడ్డి ఆదేశించారు. మంగళవారం కడప నగరంలోని స్కౌట్ హాల్‌లో కడప, చింతకొమ్మదిన్నె మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రధాన టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కడప, చింతకొమ్మదిన్నె మండలాల ఎంఎవ్ కో- ఆర్డినేటర్లు పెంచలయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని మహేశ్వర్ నగర్ వద్ద కడప-తాడిపత్రి ప్రధాన రహదారిపై లారీ ఢీకొని జగన్మోహన్‌రెడ్డి (62) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణ పరిధిలోని వినాయక నగర్‌లో నివాసం ఉండే బోలువారం జగన్మోహన్‌రెడ్డి బెల్దారి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. మృతుడు పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో వెళుతూ మహేశ్వర్‌నగర్ వద్ద డివైడర్ మలుపు తిరుగుతుండగా ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల వైపు నుండి కడప వైపు వెళుతున్న ఎపి 39 టిఎక్స్ 9276 నంబర్ గల మినీ లారీ వేగంగా ఢీకొంది. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడనుండి కడప రిమ్స్‌కు, మళ్లీ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు విడిచాడు. ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి మండల ప్రధాన నిర్వాణ కార్యక సంఘానికి నాయకుడుగా ఉన్నారు. లారీ డ్రైవర్‌ను ఆదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


బైక్‌ను ఢీకొన్న మినీ లారీ

బిల్లుల కోసం రైతుల ఎదురుచూపులు..!

ప్రజాశక్తి - వేంపల్లె

రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను తాత్కాలికంగా నిల్వ ఉంచుకొని, శుభ్ర పరచుకోవడానికి, గ్రేడింగ్ చేసి విక్రయాలు చేసుకునేందుకు పొలాల్లో రైతులు ప్యాక్‌హౌస్ నిర్మించుకున్నారు. అయితే ఆ బిల్లుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి 14 ప్యాక్‌హౌస్‌లను మంజూరు చేసింది. ఒక్కో పిహెచ్ఎం ప్యాక్‌హౌస్‌కు రూ.4 లక్షలు మంజూరు కాగా, రైతు వాటా కింద రూ.2లక్షలు, ప్రభుత్వ వాటా కింద రూ.2 లక్షలతో మంజూరైన ప్యాక్‌హౌస్‌లను రైతులు నిర్మించుకున్నారు. రైతులు డబ్బులు ఖర్చు చేసుకొని పంట తోటల్లో ప్యాక్ హౌస్‌లను నిర్మించుకొని ఏడాది అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు కాలేదు. ప్యాక్‌హౌస్‌లను రైతులు అప్పు చేసి నిర్మించుకున్నారు. పనులు పూర్తయిన అధికారులు వాటికి బిల్లులు మంజూరు చేయలేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే వాటా కంటే అధికంగా ప్యాక్ హౌస్‌లకు డబ్బులు ఖర్చు చేసినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేంపల్లె క్లస్టర్‌లో 12 ప్యాక్‌హౌస్‌లు పూర్తయ్యాయి. అధికారులు చెప్పినట్లు తూకం వేసే యంత్రం, నీరు పోయే సదుపాయంతో కూడిన గ్రేడింగ్ టేబుల్, ప్లాస్టిక్ తొట్టు, 2,000 లీటర్ల సామర్థ్యం కలిగిన సింథటిక్ వాటర్ ట్యాంక్ తోపాటు ప్యాక్‌హౌస్‌లో ఫ్యాబిర్ వంటి పరికరాలు సిద్ధం చేశామని రైతులు పేర్కొంటున్నారు. బిల్లుల మంజూరు కోసం ఎదురుచూస్తున్నామని, ప్రయోజనం లేదని వారు వాపోతున్నారు. బిల్లుల సమస్యను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా లాభంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నిధులు మంజూరు కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. జీవిలేవ వీరిన ఈదురు గాలులకు పంట తోటలు దెబ్బ తిని మరింతగా రైతులు నష్టపోయారు. ఓ వైపు ప్యాక్‌హౌస్ బిల్లులు మంజూరు కాక, మరో వైపు ఆకాల వర్షాలతో పంటలు, తోటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్యాక్‌హౌస్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

వేంపల్లెలో రైతులు నిర్మించుకున్న ప్యాక్‌హౌస్

నివేదికలు ప్రభుత్వానికి పంపించాం : రెడ్డయ్య, ఉద్యానశాఖాధికారి

ప్యాక్‌హౌస్ బిల్లుల మంజూరు కోసం నివేదికలను ప్రభుత్వానికి పంపాం. ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేస్తే రైతుల ఖాతాలో బిల్లులు పడతాయి. బడ్జెట్ విడుదల కాకపోవడంతో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి

ప్రతి కుటుంబానికీ లబ్ధి : ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

వైసిపి ప్రభుత్వం ఎన్నికలనాటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చిందని, ప్రతి కుటుంబానికి ఆర్థికంగా లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగసానిపల్లె పరిధిలో మంగళవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం వల్ల కలిగిన లబ్ధిని చదివి వినిపించారు. ప్రతి కుటుంబానికి లక్ష పైబడి ఆర్థిక ప్రయోజనం పొందారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలు వైసిపికే పట్టం కట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్ట ర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, జిల్లా కో-ఆప్షన్ మెంబర్ అచ్చుకట్ల కరీముల్లా, నాగసానిపల్లి సర్పంచు నక్క రమాదేవి, ఎంపిటిసి కరమల శ్రీదేవి, మండల సచివాలయ కన్వీనర్ పి.గోపాల్‌రెడ్డి, నాయకుడు నక్క సుధాకర్, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలన అందరి బాధ్యత

- వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరమ్మ

ప్రజాశక్తి - కడప అర్బన్

మలేరియా వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరమ్మ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మలేరియా నిర్మూలన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ఆరోగ్య శాఖ జోన్-4 రీజనల్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జీరో శాతం మలేరియా కేసుల నమోదు చేయడమే ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ ప్రధాన ఉద్దేశం అన్నారు. అందులో భాగంగానే ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోరమ మాట్లా డుతూ వైఎస్ఆర్ జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చడమే మనందరి కర్తవ్యమన్నారు. అనంతరం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో విద్యార్థులకు నిర్వహించిన పలు వక్తృత్వ, చిత్రలేఖనం తదితర పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి, డిసిహెచ్ ఎస్ డాక్టర్ హిమదేవి, ఐసిడిఎస్ పీడీ ఎం.ఎం. రాణి, అదనపు డిఎంహెచ్ఒ ఖాదర్ వలి, ఎంహెచ్ఒ ప్రశాంత్ వర్ధన్, పలువురు వైద్యాధికారులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు పాత మున్సిపల్ కార్యాలయం నుంచి మద్రాస్ రోడ్డులోని వైఎస్ఆర్ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. **బి. కోడూరు :** స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ మలేరియాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వినీత్‌కుమార్‌రాజు , నాగమణి, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, యుడిసి రామచంద్ర, ఆశాసిబ్బంది పాల్గొన్నారు. **కాశినాయన :** మలేరియా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నర్సాపురంలోని పురవీధుల గుండా వైద్యాధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, పబ్లిక్ హెల్త్ నర్స్ శారదా, ఆరోగ్య పరివేక్షకులు బాలయ్య, నాగమణి, ఫార్మసిస్ట్ సుబ్బరాయుడు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు **ఎర్రగుంట్ల :** మండలంలోని చిలమకూరు పిహెచ్‌సి పరిధిలోగల చిలమకూరు గ్రామంలో మంగళవారం ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ సాయిచరిత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎఎన్ఎంలకు, ఆశావర్కర్లకు, వాలంటీర్లకు హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి సచివాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హెల్త్ సూపర్వైజర్ విజయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** పట్టణంలో ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నుండి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.పి.శాంతికళ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్‌బాషా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాలలో మలేరియా వ్యాధిపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, అవగాహన పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు శాంతికళ, రఫిక్‌బాషా, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సాయి వెంగళరావు, యునాని వైద్యాధికారి డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, మలేరియా యూనిట్ అధికారి సుబ్బరాజు, ఆరోగ్య కేంద్రం సిఒ శ్రీనివాసులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యధికారి డాక్టర్ హనీఫ్ బాబా ఆధ్వర్యంలో గోపవరం పంచాయతీ కాల్వకట్ట, శ్రీనివాసనగర్, బియస్ నగర్, ఆచార్ల కాలనీ, సోములవారిపల్లె పంచా యతీలోని పెన్నానగర్, ఈశ్వరరెడ్డినగర్, కామనూర్‌లలో జరిగిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, సిహెచ్ఒ క్రిష్ణమ్మ,హెచ్ఇ శోభరాణి, సూపర్‌వైజర్ బి.ఎ.వరప్రసాద్, చంద్రకళ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఈశ్వరీ, సిబ్బంది పాల్గొన్నారు. **ఖాజీపేట :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మలేరియాకు సంబంధించి సమావేశం, ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఎస్.ముబీనా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సిహెచ్ఒ వెంకటసుబ్బమ్మ, ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్‌వైజర్స్ సునీల్ కుమార్, కృష్ణప్రియ, ఫార్మసిస్ట్ కేశవయ్య, సిబ్బంది పాల్గొన్నారు. **వేంపల్లె :** మలేరియా వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు దోమకాటుకు దూరంగా ఉండాలని వైద్యురాలు స్వాతిసాయి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దీన్, వార్డు సభ్యుడు హరిప్రసాద్, సిహెచ్ఒ వెంకటరత్నం, హెల్త్ ఎడ్యూకేటర్ షఫివున్నీషా, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, సిహెచ్ఒలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **చాపాడు :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు ఓబులేష్, కావ్య, సిహెచ్ఒ రాముడు, సూపర్వైజర్ సరస్వతి, క్లస్టర్ పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు. **లింగాల :** దోమ కాటుకు గురి కాకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని వైద్య అధికారి సుహాసిని, ఎంపిడిఒ సురేంద్రనాథ్ సూచించారు. లింగాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడ్డారు. కార్యక్రమంలో పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** పరిసరాల పరిశుభ్రతే మలేరియా నివారణ సాధ్యమని వైద్యులు, ప్రముఖులు సూచించారు. అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు. యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సునీల్‌కుమార్, మున్సిపల్ సహాయ కమిషనర్ రంగస్వామి మాట్లాడారు. తాళ్లమాపురం జడ్‌పి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు దోమల నుండి మలేరియా నివారణ అనే అంశంపై పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో మలేరియా యూనిట్ అధికారి శ్రీనివాసులు, ఆరోగ్యబోధకుడు వెంకటేశ్వర్లు, సిఒ.సుబ్బారెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** మలేరియా దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సల్మాన్ రాజ్, వైద్యులు ప్రదీప్, మలేరియా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ కృష్ణవేణి, ఆరోగ్య విస్తరణ అధికారి సతీష్‌కుమార్, సూపర్‌వైజర్ జగదీష్, రమణమ్మ, సుబ్బారెడ్డి. వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వల్లూరు ఎస్ఐగా పెద్దఓబన్న

వల్లూరు : మండల నూతన ఎస్ఐగా బి. పెద్దఓబన్న మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విధులు నిర్వహించిన విష్ణువర్ధన్ కడప స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. కడప వన్‌టౌన్‌గా ఎస్ఐగా ఉన్న పెద్ద ఓబన్న ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. అసాంఘిక కార్యక లాపాలపై తన దృష్టికి తీసుకొస్తే గట్టిచర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

జమ్మలమడుగు : అంగన్వాడీ కార్యకర్తలకు, అనిమేటర్లకు జీతాలు పెంచాలి సిఐటియు మండల నాయకుడు దాసరి విజయ్, సభ్యుడు. వినయ్‌కుమార్ కోరారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీలు గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారాన్ని వండి పెట్టడం, ప్రీ స్కూల్ నడపడం వంటి అనేక సేవలందిస్తున్నారని తెలిపారు. మినీ వర్కర్లు ఆయా ప్రాంతాల్లో కూడా లబ్ధిదారులకు ఆహారాన్ని అందిస్తున్నా, వారి కష్టాన్ని ఈ ప్రభుత్వం గుర్తించలేదన్నారు. వారందరిని గుర్తించి అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనిమేటర్లకు కనీసవేతనం రూ.16,000 ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేంద్ర, బాషా, హుస్సేన్‌వలి పాల్గొన్నారు.

రక్త దానం చేసిన 'రైట్ హ్యాండ్స్'

పోరుమామిళ్ల టౌన్ : పట్టణంలోని వివిధ ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఎద్దులాయపల్లి, తోట్లపల్లి గ్రామాలకు చెందిన గర్భిణులకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా నరేష్, లక్ష్మణ్ అనే వ్యక్తుల నుంచి రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ప్రసాద్, రసూల్ అడిగిన వెంటనే రక్తదానం చేసిన దాతలను అభినందించారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో రక్తనిధి కేంద్రం ప్రారంభమైనా పూర్తి స్థాయిలో వాడుకలోకి రాకపోవడం శోచనీయమని వాపోయారు. కార్యక్రమంలో రైట్ హ్యాండ్ ఛాఆరిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రసూల్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్ , విజయ్ కుమార్ ల్యాబ్ టెక్నిషన్లు రమణ, విలియం పాల్గొన్నారు.

సచివాలయం సెక్రటరీ గణేష్ సేవలు అభినందనీయం

కడప అర్బన్ : నగరంలోని 29వ డివిజన్ సచివాలయంలో 29/1 సచివాలయం అడ్మిన్ సెక్రెటరీ పి. గణేష్‌కు మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్ చేతుల మీదుగా బెస్ట్ అడ్మిన్ సర్వీస్ అవార్డు అందుకున్నారు. మంగళవారం మౌలానా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా 29వ డివిజన్ కార్పొరేటర్ ఎస్. ఎం.డి రిజ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచి వాలయాలందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సొసైటీ అధ్య క్షుడు షబ్బీర్ మాట్లాడుతూ సేవ అనేది చాలా గొప్పది, వీలైనంతవరకు స మాజం లో సేవలు అందించి ప్రజల హృదయాలలో నిలిచిపోయేలాగా సేవ లందిం చాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

టిడిపి నాయకులకు శిక్షణ

కడప అర్బన్ : నగరంలోని ఐటిడిపి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రహమతీయ కన్వెన్షన్ హాల్‌లో కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు ఆధ్వర్యంలో సమీకృత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి క్లస్టర్, బూత్, రాష్ట్ర బాడీ సభ్యులందరూ హాజరయ్యారు. రాష్ట్ర ఐటిడిపి వైస్ ప్రెసిడెంట్ షేక్ అబిద్ ఆర్‌టిఎస్ ట్రైనర్ ఫక్రుద్దీన్ ఓటర్ వెరిఫికేషన్ హర్ష హాజరయ్యారు. నియోజకవర్గం పరిధిలోని నగరం, డివిజన్ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులుపాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ల పేరుతో అక్రమ వసూళ్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మాట్లాడుతున్న సత్యనారాయణ

విద్యుత్ మీటర్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ ఆరోపించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తమీటర్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ఇందుకు కిలోవాట్ ప్రకారం డబ్బులు చెల్లించాలన్నారు. అయితే ఇక్కడ కొందరు అధికారులు రూ.5వేల నుండి రూ.10వేల వరకు అక్రమంగా డబ్బు వసూళ్ల చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ అధికారులు బినామీ పేర్లతో కాంట్రాక్టర్ అవతారమెత్తి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా నకిలీ మీటర్లు ఏర్పాటు చేసి కొత్త మీటర్లని డబ్బులు వసూలు చేసి సందర్భాలున్నాయన్నారు. ప్రైవేట్ లే అవుట్లల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాట్లలో కూడా అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వ్యక్తులపై విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు శేఖర్, శివ పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం ఇంజనీరింగ్, డిప్లొమా చివరి సంవత్సరం విద్యార్థులకు ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో కళాశాల కరస్పాండంట్ డాక్టర్ వి.జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ కళాశాల చదువు ముగించుకొని విద్యార్థులు జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కష్ట సమయాల్లోనైనా మిమ్మల్ని ఆదుకోవడానికి సిబిఐటి ఉంటుందని, విద్యార్థులకు, కళాశాలకు ఎంతో విడదీయరాని అనుబంధం ఉంద న్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీని వాసులరెడ్డి , డైరెక్టర్ వి.లోహిత్ రెడ్డి, ఐడిపిస్ ప్రిన్సిపల్ పి.రవీంద్రకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులు

27న సీజ్ చేసిన వాహనాలకు వేలం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 27న వేలంపాట నిర్వహిస్తున్నట్లు జమ్మలమడుగు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.లత ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మలమడుగు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్నామన్నారు. కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తిగల వారు తమ ఆధార్ కార్డు, ఏదైనా ప్రూఫ్ తీసుకొని వేలంలో పాల్గొనవచ్చునని సూచించారు.

ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ కింద చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించి, పేదలకు ఇబ్బందుల్లేకుండా చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి పాలనలో ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారిందన్నారు. పేదలకు కూడా కార్పోరేట్ స్థాయి ఉన్నత వైద్య సేవలు అందించాలనే ఉన్నత లక్ష్యంతో 2007లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. జగన్ పాలనలో ఆ లక్ష్యం నెరవేరలేదన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే డ్రైవింగ్ లైసెన్స్

ప్రజాశక్తి - వేంపల్లె

ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే డ్రైవింగ్ లైసెన్స్ సులువుగా పొందవచ్చునని పులివెందుల బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ఎంవి ప్రసాద్ చెప్పారు. వేంపల్లెలో అభయ ఫౌండేషన్, చైతన్య మహిళా మండలి సంయుక్తంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉచిత డ్రైవింగ్ నేర్చుకున్న వారికి శిక్షణ తంగతులు ముగ్గింపు కార్యక్రమంలో లైసెన్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డ్రైవింగ్‌లో మెళకులు నేర్చుకొంటే ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వీలుంటుందన్నారు. డ్రైవింగ్ శిక్షణ నిరుపేద యువతకు చాలా ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఉచిత శిక్షణలో మొదటి విడతలో 16 మంది లైసెన్సులు పొందడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మైకేల్ విజయ్, కుమార్, బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

లైసెన్సులు పొందిన యువతతో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

ఎంజెఆర్‌పిలో ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోండి

జమ్మలమడుగు రూరల్ : మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ కె.వి.ఎస్ రామక్రిష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో రూ.250 చెల్లించాలన్నారు. ప్రవేశపరీక్ష అనంతరం ఫలితాల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారన్నారు. దరఖాస్తులను మేనెల 18వ తేదీలోగా పంపాలన్నారు. వీరికి మే నెల 28న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. సీటు సాధించిన విద్యార్థులకు రాష్ట్రంలోని 14 జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తారన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

చాపాడు : విజయవాడ స్మృతి వనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తప్పెట హరిబాబు మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మాదిగ కార్పొరేషన్‌కు వెంటనే నిధులు కేటాయించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిం చాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

హాట్ బాక్స్‌లు వితరణ

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

కౌన్సిలర్ విజయ కుమార్ నాయుడు విభిన్న ప్రతిభావంతులకు మంగళవారం హాట్ బాక్స్‌లను పంపిణీ చేశారు. స్థానిక ముద్ద నూరు రోడ్డులోని విభిన్న ప్రతిభావంతుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులు, మిత్రుల సమక్షంలో జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తన జన్మదిన సందర్భంగా ఒక మంచి సేవా కార్య క్రమం చేపట్టి, వికలాం గులకు చేయూ తనం దించిన విజయ్ కుమార్ నాయుడును ఈ సం దర్భంగా పలువురు అభినం దించారు. కార్య క్రమంలో విభిన్న ప్రతి భా వంతుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, వైసిపి నాయకులు రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ గండ్లూరి మనోహర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

హాట్ బాక్స్ అందజేస్తున్న విజయ్ కుమార్ నాయుడు

CHANGE OF NAME

THE ANDHRA PRADESH GAZETTE PUBLISHED BY AUTHORITY

I, SREERAMA OBULESU, S/o SREERAMA JOHN MOSHA, Qualification : Inter, Designation: M.T.S. O/o Superintendent of Postoffices, shall hece forth be known as SREE RAMA PRASANNA KUMAR, S/o Sreerama John Mosha due to Nemerology.

SREERAMA OBULESU
Proddatur,
12-04-2023.